తెలుగు దినపత్రిక
# సిద్ధిపేట పవర్
ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను
ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి
ఫోన్ : 9866338848
www.siddipetpower.com

శుక్రవారం 07-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 48 వెల : 06 రూ

## రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

**– జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్**



సిద్దిపేట పవర్ దినపత్రిక: రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరేస్తామని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచిస్తుందని శంకర్ మండిపడ్డారు. శాసనమండలి పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందడం పట్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బిజెపి శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డితో శంకర్ మాట్లాడారు.



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల నిధులు మంజూరు చేసి రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ వరంగల్లో ఎయిర్ ఫోర్టు జాతీయ రహదారులు ఇలా అనేక అభివృద్ధి పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో సర్పంచులు ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, జడ్పీ చైర్మన్ కూడా బిజెపి కైవసం చేసుకుంటుందని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాసం గారి వెంకట్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఇగ్రి ఉమా సురేషన్ రెడ్డి, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో కనీస సౌకర్యాలు కల్పించ లేదు

**– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ**

సిద్దిపేట పవర్ దినపత్రిక: బీఆర్ ఎస్ ప్రభుత్వంలో నంగునూరు మండలంలోని వాగవతలి గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రాధాన్యత ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలతో మంజూరైన సీసీ రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. సందర్భంగా పూజల





హరికృష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో వాగవతలి గ్రామాలలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని చెప్పారు. గణపురం లో మంచినీటి ఎద్దడి నివారణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, కౌన్సిలర్ ఎల్లం యాదవ్, భాస్కర్, వెంకట్ రెడ్డి, ఎం డి.ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సాదుల పవన్, కాంగ్రెస్ నాయకులు పంగ రాజశేఖర్ రెడ్డి, బంగారు నర్సింలు, బొల్లు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నుండి మండలికి వెళ్లే నాయకురాలు ఎవరూ.?

**కాంగ్రెస్ పార్టీలో ఇదే జోరుగా చర్చ..**

సిద్దిపేట పవర్ దినపత్రిక ప్రతినిధి: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లు ఐదు భర్తీ కానున్నాయి. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. ఎమ్మెల్యే సంఖ్యా బలం ప్రకారం బిఆర్ఎస్ కు ఒక్కటి పోగా కాంగ్రెస్కు నాలుగు సీట్లు దక్కే ఛాన్స్ ఉంది. పొత్తులో భాగంగా సిపిఐ తనకు ఒక ఎమ్మెల్సీ కావాలని పట్టుబడ్తోంది. ఎంఐఎం కూడా అడిగే ఛాన్స్ ఉంది. కానీ ఇస్తే గిస్తే.. సిపిఐ కి ఇవ్వొచ్చు లేదంటే నాలుగు స్థానాలను కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ఛాన్స్ ఉంది. ఈ లెక్కనా కాంగ్రెస్కు నాలుగు ఎమ్మెల్సీ లను ఎవరికీ ఇస్తుందని పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి దాదాపు ఖరారైనట్లు టాక్. మరో మూడు సీట్లలో 30కి పైగా నేతలు కన్నేశారు. అయితే ఈసారి మండలికి మహిళా నేత ను పంపాలనే ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు సమాచారం. గతేడాది ఎమ్మెల్సీ లుగా మహేష్ కుమార్ గౌడ్, బలమూరి వెంకట్ లకు అవకాశం ఇచ్చారు. ఈ సారి నాలుగింటిలో ఒక్కరికి మహిళా ఉండేలా చూడాలని ఏఐసీసీ ఆదేశించినట్లు సమాచారం. శాసన మండలిలో బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్సీలు కవిత, వాణి దేవి కు కౌంటర్ ఇవ్వాలన్నా.. మహిళా నేతను మండలికి పంపాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. ఈ మధ్యకాలంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. కవితను అదేస్థాయిలో ఎదుర్కనే నాయకురాలు ఎవరినీ కాంగ్రెస్ పార్టీలో అన్వేషణ జరుగుతోంది. మండలిలో మంచిగా మాట్లాడే వాక్చాతుర్యం, ప్రజల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకెళ్లే మహిళా నాయకురాలు ఎవరబ్బా.. అని పీసీసీ ఆలోచన చేస్తుంది. ఇప్పటికే తెలంగాణ ప్రదేశ్ కమిటీ ముగ్గురు మహిళా నేతల పేర్లను గుర్తించి, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**అధిష్టానం నోటీసులో ఉన్న మహిళా నాయకురాళ్లు.**

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ విభాగం ప్రెసిడెంట్ గా ఉన్న సునీతా రావు, రైతు కమిషన్ సభ్యురాలుగా ఉన్న భవానీ రెడ్డి మారికంటి, గద్వేల్ నియోజకవర్గ ఇన్చార్చ్ సరితా తిరుపతయ్య యాదవ్ ల



పేర్లు ఏఐసీసీ నోటీసుకు వెళ్లినట్లు సమాచారం. అయితే ఈ ముగ్గురిలో సునీత రావ్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ గోషామహల్ నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అదేవిదంగా సరితా యాదవ్ సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలు. సరితా కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇక భవానీ రెడ్డి కి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. కానీ కొత్తగా ఏర్పాటుచేసిన రైతు కమిషన్ లో సభ్యురాలిగా సీఎం రేవంత్ రెడ్డి అవకాశం ఇచ్చారు. ఈ ముగ్గురిలో ఎవరికీ ఎమ్మెల్సీ వరిస్తుందోనని పార్టీలో ప్రభుత్వంలో ఆసక్తిగా చర్చ జరుగుతోంది. ఈ ముగ్గురు మహిళా నాయకురాళు ప్రతిపక్ష పార్టీల నేతలను, మండలిలో ఎమ్మెల్సీ కవితను ఎదుర్కనే సత్తా ఉందని చర్చించుకుంటున్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ కృషిచేయడం సిగ్గుచేటు

- అందుకే బీజేపీ గెలిచింది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ లో నాయకులు లేరా
- కేటీఆర్ కవిత జైలుకు వెళ్లకుండా చీకటి ఒప్పందం చేసుకుంది
- సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్న బీజేపీ. బీఆర్ఎస్ పార్టీలు
- మీ రహస్య ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేయడం సిగ్గుచేటు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు పేరుకి మాత్రమే వేరు అని కానీ లోలోపల వారు ఇద్దరు ఒక్కటే అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇష్టం వచ్చినట్లుగా బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు డబ్బులు పంచారని అన్నారు. బీజేపీ కి బీఆర్ఎస్ మద్దతు తెలుపుతూ ఓట్లు వేశారని అందుకే బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర పార్టీ ఎందుకు పోటీ చేయలేదో ప్రజలకు అయినా తెలపాలని అన్నారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీలో పోటీ చేసేందుకు గ్రాడ్యుయేట్ నాయకులు లేరా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బిజేపి కుట్రలు చేస్తే బీజేపీకి బీఆర్ఎస్ వత్తాసు పలికింది అని అన్నారు. కేటీఆర్ ఫార్ములా ఈ కారు రెస్ లో అరెస్టు కాకుండా బిజేపి అడ్డుపడుతూ కుట్రలు చేస్తుందని అన్నారు. మద్యం కుంభకోణంలో కవిత కూడా జైలుకు వెళ్ళకుంగా కేసుల నుండి తప్పించుకునేందుకు బీజేపీ బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు. పదవుల కోసం బీజేపీ బీఆర్ఎస్ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మీరు ఇద్దరు చేస్తున్న నాటకాలను రహస్య ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఏక్కువ స్థానాలను గెలుచుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు అని ఆయన ఆధ్వర్యంలో రాష్టం సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం రాకేష్ అనిల్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.






# నీటిని అక్రమంగా తరలిస్తే ఊరుకోం


- బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ



సిద్దిపేట పవర్ నంగునూరు మండలం మార్చి 06: సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్ మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా కండించి రంగనాయక సాగర్ జలాలను ఎల్ డీ 10 కాలువ ద్వారా తాపాస్ పల్లి రిజర్వాయర్ కు అక్రమంగా నిటిని తరలించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు ఇక్కడి ప్రాంత రైతులకు నీళ్ళు సరిపోక పంట పొలాలు ఎండుతున్నాయి దానిని దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేయడం కుదరదు అక్రమంగా నీటిని విడుదల చేస్తే రైతుల పట్ల బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ రాగుల సారయ్య సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య రాంరెడ్డి పురెందర్ నాగేంద్రం కిష్టారేడ్డి ఉల్లి మల్లయ్య సత్యం అకుబత్తిని రాము శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి





సిద్దిపేట పవర్ నంగునూరు మార్చి 6: నంగునూరు మండలంలోని రాజగోపాల్పేట గ్రామంనికి చెందిన కాటం రాజేష్ చెల్లెలు. లావణ్య, ఎలా లింగం కూతురు రమ్య దర్గపల్లి గ్రామానికి చెందిన రాజేందర్ యాదవ్, నాగరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాకాల కల్పన- బాబు చెల్లెలు,రమ్య పలువురి వధూవు వరుల వివాహ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి విద్యార్థి భాగం నాయకులు గోవిందరం రవి బిక్షపతి నాయక్ , రోహిత్ రెడ్డి నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా

## అంతరాయం లేకుండా చూడాలి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత పూజల గోపికృష్ణ
- విద్యుత్ అధికారులతో భేటీ
- విద్యార్థులకు పరీక్ష ల సమయం.
- రంజాన్, ఉగాది పండుగ ల వేల ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్ధిపేట నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా కొనసాగించాలి అని సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపీ కృష్ణ గారు నేడు విద్యుత్ కార్యాలయంలో అధికారులతో చంద్రమోహన్. శ్రీనాథ్ లక్మి నారాయణ గార్లను కోరడం జరిగింది.ముక్యంగా వేసవికాలంలో అలాగే విద్యార్థుల పరీక్షల సమయం.మరియు రంజాన్.ఉగాది పండుగలు ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అని చెప్పారు..ఏదైన సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని కోరారు.అలాగే సిద్దిపేట లో ఉన్న కొన్ని సమస్యలను అధికారులకు చెప్పడంతో వెంటనే స్పదించి పరిష్కరించబడింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలి అని కోరారు.ప్రజల ఇచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పదించి సమస్యలను పరిష్కరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి.సాయి ప్రతాప్.బబ్బు.నవీన్.రాకేష్. శ్రీనివాస్.ప్రవీణ్.పవన్.అనిల్.తదితరులు పాల్గొన్నారు..

